నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 29 మార్చి 2025 | పేజీలు 8

# రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా రావూఫ్



నెల్లూరు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో ప్రీతివంతమైన పార్టీలో అంతర్భాగమని తలచే సోషల్ మీడియా విభాగంలో మహమ్మద్ రావూఫ్‌ని రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జగన్మోహన్ రెడ్డికి, అలాగే తన పేరు ప్రతిపాదించిన నెల్లూరు నగర ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. తన మీద నమ్మకంతో బాధ్యతాయుతమైన పదవిలో నియమించినందుకు తన శక్తిమేర పార్టీకి సేవ చేస్తానని, తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. తన చివరి క్షణం వరకు పార్టీకి తన సేవలందిస్తానని తెలియజేశారు.

### ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన

# యోగా వెల్‌నెస్ సెంటర్లు ఎన్ని?



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని యోగా వెల్‌నెస్ కేంద్రాలు కేటాయించారో తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. లోక్‌సభలో శుక్రవారం ఈ మేరకు ఈ అంశంపై ప్రశ్నించారు. 2014-15 నుంచి 2019-20 మధ్య రాష్ట్రానికి 50కి పైగా యోగా వెల్నెస్ సెంటర్లు ఆమోదించబడినది వాస్తవమేనా.. అని ఆరా తీశారు. అలాగే 2020-21 నుంచి 2024-25 మధ్య ఆమోదించబడిన యోగా వెల్నెస్ కేంద్రాల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిపాదనల ప్రకారం 2014-15 నుంచి 2019-20 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేషనల్ ఆయుష్ మిషన్ కింద 13 యోగా వెల్నెస్ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదే విధంగా 2020-21 నుంచి 2024-25 మధ్య 45 యూనిట్ల యోగా వెల్నెస్ సెంటర్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినట్లు వివరించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం నివేదించిన ప్రకారం ఫిబ్రవరి 2025 నాటికి 13 యోగా వెల్నెస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే సాక్షిగా.. డిష్యుం.. డిష్యుం !

వింజమూరు, మేజర్‌న్యూస్ :

వింజమూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే సాక్షిగా.. కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు డిష్యుం డిష్యుం చేసుకున్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే నియోజకవర్గ పరిధిలోని మండల తహసిల్దార్‌లతో సమీక్ష సమావేశం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించారు. సాయంత్రం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి యారవ కృష్ణయ్య.. చల్లగిరగల వాసులతో కలిసి ఎమ్మెల్యేను కలిసేందుకు పార్టీ కార్యాలయానికి విచ్చేశాడు. ఈ క్రమంలో అక్కడే ఉన్న మాజీ జడ్పీటీసీ దామా మహేష్ ఉండటం యారవ వర్గీయులు, దామా సమీప బంధువులు, వైఎస్ఆర్ పార్టీ వర్గీయులు బుధవారం రాత్రి గొడవ జరగడంతో ఈ గొడవల్లో తెలు గు దేశం పార్టీ నాయకులకు రక్త గాయాలు కావడంతో కొండాపురం ఎస్ఐ సంఘటనా స్థలానికి విచ్చేసి గాయపడిన వారిని కావలి వైద్యశాలలో వైద్య పరీక్షలు చేయించి వారిని మళ్లీ కొండాపురం తీసుకొని వచ్చి స్టేషన్లో రాత్రంతా ఉంచడంతో.. విషయం తెలుసుకు న్న యారవ కృష్ణయ్య.. ఆ ఎస్ఐతో మాట్లాడి దేశం నేతలను విడిపించుకుని ఎమ్మెల్యే వద్దకు రావడంతో ఎమ్మెల్యే వద్ద యారవ గొడవ గురించి చెప్తున్న సమయంలో దామా మహేష్ ఒక్క ఉదుటున కాలుతో యారవ కృష్ణయ్యను తన్నడంతో కుప్పకూలిపోయాడు. దాంతో యారవ వర్గీయులు దామాతో బాహాబాహీకి దిగారు. దాంతో దామా మహేష్‌ను ఎమ్మెల్యే మందలించడంతో దామా పక్కకు తప్పుకున్నాడు. అక్కడే ఉన్న యారవ కృష్ణయ్య వర్గీయులు పార్టీ కార్యాలయం వద్ద నుండి బయటకు వచ్చేశారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో యారవపై జరిగిన దాడితో యారవ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఎమ్మెల్యే ఎలాంటి సర్దుబాటు చేయకపోవడంతో ఎన్నికల సమయంలో పార్టీ కోసం కష్టపడి పని చేసే వాళ్లని దూరం పెట్టి భజనపరులను పక్కన పెట్టుకొని రాజకీయం చేయడం మంచిది కాదని దేశం పార్టీ నేతలు వాపోతున్నారు.

### ట్రాక్టర్లు అందజేసిన

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్



వింజమూరు, మేజర్‌న్యూస్ :

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛ భారత్ నిధుల నుండి చాకలికొండ, కాటేపల్లి పంచాయతీలకు మంజూరైన రెండు ట్రాక్టర్లను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి సమక్షంలో అందజేశారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు ట్రాక్టర్ ఎక్కి నడిపారు. అనంతరం కాకర్ల ప్రవీణ, సర్పంచ్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం మెరుగుకై రూ.12 లక్షల విలువ కలిగిన ట్రాక్టర్లను పంపిణీ చేశామన్నారు. వీటిని వినియోగించుకొని -మిగతా 2లో

### పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు

# ప్రజాభిప్రాయాలు

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :



ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎలా చేరుతున్నాయో తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నందున ప్రభుత్వ ఉద్యోగులు సమర్ధవంతంగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ప్రభుత్వం చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం గురించి ముఖ్యమైన శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను ఐవీఆర్ కాల్స్, క్యూ ఆర్ కోడ్, వాట్సాప్‌ల ద్వారా ప్రజల నుండి తెలుసుకుంటుందన్నారు. పెన్షన్లు, రేషన్, దీపం, అన్నా క్యాంటీన్లు, ఎరువులు, విత్తనాలు, పారిశుధ్యం, ఆర్టీసి సేవలు, దేవాలయాలు, వైద్య శాలలు, రోడ్లు, ఇసుక, మద్యం దుకాణాలు -మిగతా 2లో

### ఇఫ్తార్ విందులో..

# అర్జున్ రెడ్డి



ఘన స్వాగతం పలికిన మైనారిటీ సోదరులు

బుచ్చిరెడ్డి పాళెం పెద్ద మసీదులో ఇమామ్, రంజాన్ తోఫా కిట్ల పంపిణీ చేసిన అర్జున్ రెడ్డి

2లో

# పార్కులలో వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని అన్ని పార్కులలో జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ శుక్రవారం 18వ డివిజన్ హరనాధపురం, పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నగరపాలక సంస్థకు చెందిన సుమారు ఒకటిన్నర ఎకరాల ఖాళీ స్థలానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి పార్కు నిర్మాణానికి కృషి చేస్తామని తెలియజేశారు. స్థానిక డివిజన్లో 11 ప్రాంతాలలో పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, అందులో తొలుతగా ఐదు పార్కులను అభివృద్ధి చేసి పార్కులలో అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలను, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్కులను అభివృద్ధి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేనున్నామని కమిషనర్ వెల్లడించారు. నగరవ్యాప్తంగా ప్రణాళికాబద్ధమైన పారిశుధ్య నిర్వహణకు, దోమల నిర్మూలనకు ప్రతిష్టాత్మక చేపట్టిన భూగర్భ డ్రైను వ్యవస్థలో అన్ని గృహాలను అనుసంధానం చేసి, పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా భూగర్భ డ్రైను వ్యవస్థకు గృహాలను అనుసంధానించేందుకు సుమారుగా 5 వేల రూపాయలు ఖర్చు అవుతుండగా, పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు భూగర్భన్నర డ్రైను అనుసంధానం ప్రక్రియను అన్ని గృహాలకు పూర్తి ఉచితంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోవు మూడు నెలల్లో అన్ని గృహాలను భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానించేలా ప్రణాళికాబద్ధమైన చర్యలను పూర్తి చేస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, ప్రతి ఒక్కరు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పాటు, తగిన రక్షణ చర్యలను తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అశోక్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ. రామ్‌మోహన్ రావు, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు, రెవెన్యూ ఆఫీసర్ ఇనాయతుల్ల, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో.. అర్జున్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రంజాన్ అంటే శాంతి సహనాలకు ప్రతీకగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమారులు అర్జున్‌రెడ్డి అభివర్ణించారు. ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు బుచ్చి పట్టణంలోని పెద్ద మసీదుకు విచ్చేసిన అర్జున్ రెడ్డికి ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. అనంతరం మసీదు ఇమాం, మౌజన్లకు రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు అర్జున్‌కి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి మైనారిటి నాయకులు షబ్బీర్, మహబూబ్ బాషా, సందాని, కౌన్సిలర్ రహమాత్, ఫిరోజ్, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బత్తుల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మహిళల రక్షణ కవచం శక్తి యాప్

### నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు




**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** మహిళల రక్షణకవచం 'శక్తి' యాప్ అని, ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలని నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు వెంకటాచలం మండలంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలన్నారు. మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ప్రిన్సిపాల్ సిహెచ్ విజయ, కోఆర్డినేటర్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హనుమారెడ్డి, శక్తి టీమ్ ఏఎస్ఐ సుబ్బరాజు హెచ్‌సి శామ్యూల్, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, రంగయ్య, మహిళ పీసీ సుప్రియ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### వెనుక బడిన వార్డులకు అభివృద్ధికి

# నిధులు కేటాయించండి

### 3వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ అందే ప్రత్యూష



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చి పట్టణంలో వెనుకబడిన వార్డులకు అభివృద్ధి నిధులు కేటాయించాలి, కనీస జీవన అవసరాలు మౌళిక సదుపాయాల కల్పన తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ రోడ్లు, విద్యుత్ దీపాలు కల్పించండని బుచ్చిరెడ్డిపాలెం మూడవ వార్డు కౌన్సిలర్ అందే ప్రత్యూష కోరారు. శుక్రవారం బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు వికేంద్రీకరణ చేసి సమాగ్రాభివృద్ధికి తోడ్పడండన్నారు. అభివృద్ధి చెందిన వార్డులకు నిధులు కేటాయించడం ద్వారా ఉపయోగం లేదని పేర్కొన్నారు. వెనుక బడిన వార్డులను గుర్తించి వాటి ప్రాతిపదికన నిధులు మంజూరు చేయండని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధితోనే నగర సమాగ్రాభివృద్ధి సహకారం అవుతుందని డాక్టర్ అందే ప్రత్యూష తెలిపారు తెలిపారు.

## సివిల్ సప్లయ్స్ బోర్డు సమావేశానికి హాజరైన వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలోని కానూరు రోడ్‌లో ఆహార, పౌర సరఫరాల శాఖ ఆఫీసులో ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన బోర్డు మీటింగ్‌కు సివిల్ సప్లయ్స్ ఎండి మంజీర్ జిలాని సమూన్, కమిషనర్ సౌరబ్, చైర్మన్ తోట సుధీర్, డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హాజరయ్యారు. రైతులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను మంత్రి నాదెండ్ల మనోహర్, ఎండికి వివరించారు.

## ట్రాక్టర్లు అంద చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. టాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి సంపద సృష్టించాలని తెలిపారు. ఇంతకాలం వాహనం లేని ఈ రెండు పంచాయతీలకు వాహనాలు రావడం పట్ల గ్రామ సర్పంచులు నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చాకలికొండ సర్పంచ్ ఉప్పిరెట్ల సుబ్బలక్ష్మి కుమారి, డాక్టర్ వెంకటేశ్వర్లు, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, కొండాపురం మాజీ జడ్పీటిసి సభ్యులు దామా మహేష్, టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష, కాటేపల్లి సర్పంచ్ ముప్పూరి విజయలక్ష్మమ్మ, లెక్కల వెంగళరెడ్డి, దిండు నారాయణ, ఉప సర్పంచ్ నాగేంద్రబాబు, కేశవ నారాయణ, దిండు కిరణ్, దిండు వెంకటేష్, కార్యదర్శులు శేఖర్, షరీఫ్ తదితరులు ఉన్నారు.

## పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రజల అభిప్రాయాలు

(మొదటి పేజీ తరువాయి)

తదితర అంశాలపై అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు. ప్రభుత్వం నుండి ప్రజలకు ఎంత మంచి సేవలు అందుతున్నాయో తెలుసుకుని మరింత మెరుగు పరచడానికేగానీ, ఎవరి మీద చర్యలు తీసుకోమని చెప్పారు. ప్రజలకు అందించే వివిధ రకాల సేవలలో ఉన్న లోపాలను వారి ద్వారానే తెలుసుకుని సరిదిద్ది మరింత మెరుగ్గా అందించడానికి చేసే ప్రయత్నమే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ఏయే సేవల్లో వెనుకబడి ఉన్నామో గుర్తించి, మరింత మెరుగ్గా సేవలందించడమే లక్ష్యమన్నారు. ఇందులో ఎవ్వరిని బాధ్యులను చేసి శిక్షించే ఉద్దేశం లేదన్నారు. ప్రభుత్వం అందించే పెన్షన్లు, రేషన్ కార్డ్స్, దీపం-2, వైద్య, రెవిన్యూ, ఆర్‌టిసి, దేవాలయాల్లో అందించే సేవలు తదితరాలపై ప్రభుత్వం ఐవిఆర్, క్యూ ఆర్, వాట్సాప్ వంటి వివిధ మార్గాల ద్వారా ప్రజల అభిప్రాయం సేకరిస్తుందన్నారు. ప్రతివారం ఒక్కో అంశం మీద నాలుగు వారాల్లో ప్రభుత్వ సేవలన్నింటిపై ప్రజాభిప్రాయాలు సేకరిస్తారన్నారు. ఇందులో అభిప్రాయాలు వెలిబుచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఏదేని ప్రభుత్వ సేవల గురించి ఒకే ప్రాంతం నుండి తరచుగా వ్యతిరేక అభిప్రాయం వ్యక్తమవుతుంటే, స్థానికంగా విచారించి ఆయా శాఖల అధికారులను హెచ్చరించాలన్నారు. ప్రభుత్వ విధానాల గురించి ప్రజల్లో నమ్మకం కలిగించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. కేవలం ర్యాంకుల కోసం పనిచేయడం కాకుండా నిజాయితీగా సేవాలోపాలను గుర్తించి, సరిదిద్ది ప్రజలకు సేవలందించాలన్నారు. వైద్యశాలల్లో పేదలకు అందించే సేవలు, పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే నిత్యావసరాలు, ఆర్‌టిసి బస్‌ల సమయపాలన, అన్న క్యాంటీన్లలో అందజేసే పదార్థాల నాణ్యత, దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యత తదితరాలపై వచ్చే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా తగిన కార్యాచరణ ప్రణాళిక తయారుచేయాలన్నారు. ప్రతి నెల ఈ అంశంపై సమీక్ష చేస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, అడిషనల్ ఎస్‌పి సౌజన్య, డిఆర్ ఓ ఉదయభాస్కర్ రావు, డియంహెచ్ ఓ సుజాత, డిసిహెచ్ఎస్ శేషారత్నం, విద్యుత్ ఎస్ఇ విజయన్, డిపిఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీబాబు, సిపిఓ నరసింహారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ పై ప్రజాదరణ పెరుగుతోంది

- యువత ఆసక్తి కనపరుస్తోంది
- కార్యకర్తలకు అండగా ఉంటాం
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ పై ప్రజాదరణ, ముఖ్యంగా యువత, విద్యావంతులు ఆసక్తి కనపరుస్తున్నారని నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ అన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని బీజేపీ కార్యాలయ ప్రాంగణంలో జనసేన పార్టీ చేరికల సభ జరిగింది. సోమశిల మాజీ వార్డు సభ్యులు ముత్తం శెట్టి కృష్ణ తన స్నేహితులు, శ్రేయోభిలాషులతో పార్టీలో చేరారు. భాగంగా బద్వేల్ రోడ్డు సెంటర్ నుండి సభా వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నలిశెట్టి శ్రీధర్ నాయకత్వం వర్ధిల్లాలని కార్యకర్తలు అభిమానులు నినాదాలు చేశారు. బాణాసంచా, పూల వర్షం నడుమ ర్యాలీ జరిగింది. ముత్తం శెట్టి కృష్ణకు పార్టీ జెండా కప్పి నలిశెట్టి శ్రీధర్ ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి తాను జనసేన పార్టీలో కొనసాగుతున్నానని, కార్యకర్తల అభిమానుల కష్టాల్లో అండదండలుగా నిలిచానని ఆయన అన్నారు. యువత పార్టీలో చేరేందుకు ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ముందుకు వెళ్లేందుకు మక్కువ చూపుతుండడం శుభపరిణామం అన్నారు. పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కంటే శ్రీనివాస భరత్ మాట్లాడుతూ.. మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృష్ణ కృషి చేయాలని కోరారు. కృష్ణ చేరిక సంతోషంగా ఉందని ఆయన ఆధ్వర్యంలో మండలం నుంచి మరి కొంతమంది వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కానగల వెంకట రమణయ్య కృష్ణను సన్మానించారు. కార్యక్రమంలో నెల్లూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజై బాబు,మండల పార్టీ అధ్యక్షుడు ఉదయగిరి రవి, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, సర్వేపల్లి పార్టీ నాయకుడు నారిదాసు రవి, నియోజకవర్గ నాయకుడు జె.పి.రాయల్, మండల నాయకులు కార్యకర్తలు పవన్‌కళ్యాణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగినమున్సిపల్ సమావేశాలు



- ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి దిశగా బుచ్చి పట్టణం
- 13 అజెండాలు ఏకగ్రీవ ఆమోదానికి సహకరించిన స్వపక్ష, విపక్ష సభ్యులకు ధన్యవాదాలు : ఛైర్ పర్సన్ మోర్లసుప్రజ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి సమావేశంలో 2024-25 సవరించిన బడ్జెట్ అంచనాలతో పాటు 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలను ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి సభలో సభ్యులకు వివరించారు.నగర పంచాయతీ మొత్తం ఆదాయం 22 కోట్ల 88 లక్షల 22 వేల 22 రూపాయలు కాగా ఖర్చు 17 కోట్ల 25 లక్షల19 వేలుగా అధికారులు తేల్చారు. దాదాపు5 కోట్ల63 లక్షల వరకు నిల్వతో ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రారంభం కానున్న విషయాన్ని ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన ప్రారంభమైన బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 13 అజెండాల సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వాదోపవాదాలకు తావు లేకుండా అభివృద్ధి కార్యక్రమాల అజెండాలకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన సభ్యులకు ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కౌన్సిల్ సమావేశాలలో కమీషనర్ డి.బాలకృష్ణ, వైస్ ఛైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్‌లతోపాటు బుచ్చిరెడ్డి పాలెం పట్టణ కౌన్సిలర్లు,నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌ఎస్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా క్రీడా దినోత్సవం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 17వ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ఛైర్మన్, కరస్పాండెంట్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో హెడ్ అండ్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు యువతకు ఎంతో మేలు చేస్తాయని క్రమశిక్షణ, నిబద్ధత, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. క్రీడలు ఆడటం వలన శరీరం దృఢంగాను ఆహ్లాదకరంగా ఆరోగ్యంగా ఉండటానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు వల్ల విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు జ్ఞాపకశక్తి వృద్ధి చెంది అకడమిక్‌లో మంచి మార్కులు సాధించుటకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. తదనంతరం రాష్ట్రస్థాయిలో, యూనివర్సిటీ స్థాయిలో వివిధ క్రీడలలో ప్రథమ ద్వితీయ




స్థానాలలో బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం కాలేజీ స్థాయిలో వివిధ క్రీడలు, గేమ్స్‌లలో ఓవరాల్ ఛాంపియన్షిప్‌లను సీఎస్సీ డిపార్ట్మెంట్ విద్యార్థిని విద్యార్థులు గెలుపొందగా వారికి షీల్డ్ ను అందజేశారు. ఆ తర్వాత వ్యక్తిగత క్రీడలలో గేమ్స్‌లలో పాటిస్పేట్ చేసిన వారికి బహుమతులతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఆర్వి రమణారెడ్డి, పిడి ఏ కిరణ్ కుమార్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలు తనిఖీ

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్పేటలోని జడ్పీ హైస్కూల్ మోడల్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. శుక్రవారం సైన్సు పరీక్ష జరిగింది. మోడల్ పాఠశాలలో 144 మంది గాను 140 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు చీఫ్ డిపార్ట్మెంటల్ అధికారులు తెలిపారు. అలాగే జడ్పీ హైస్కూల్లో పరీక్షా కేంద్రంలో 104 మందికి గాను 103 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు డిపార్ట్మెంటల్ అధికారి చీఫ్ తెలిపారు.

## ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంచర్ల మధుసూదన్ రావు



**కావలి, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమైక్య జిల్లా చైర్మన్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంచర్ల మధుసూదన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వానికి అదేవిధంగా నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం వారికి రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లాలోని ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల సహకారంతో జిల్లాలో విద్యాశాఖ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో మానిటరింగ్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాయం ఉపాధ్యాయ రిటైర్మెంట్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిపిఎస్: జిపిఎస్ లు రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు జీవో నెంబర్ 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని ఇవ్వాలని 12వ పీఆర్సీ పే కమిషన్ నియమించాలని 11వ పిఆర్సి బకాయిలను, నూతన డిఏ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, గతంలో ఇవ్వబడిన 117 జీవోను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏ కళాశాల మూతపడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా ఫ్యాప్టో చైర్మన్‌గా అందరికీ అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## విద్యార్థులలో గణితంపట్ల ఉత్సాహం పెంపొందించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో గణితం పట్ల ఉత్సాహంని పోటీ తత్వాన్ని అలవర్చాలని ఎంఈఓ-1 షేక్ మస్తాన్వలి సూచించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని గుడి నరవ, ఎస్వీ చింతల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలిస్తూ 3, 4, 5 తరగతుల విద్యార్థులకు మనోగణితం అభ్యాసం చేయించాలని, పూర్తి అయిన పాఠ్యాంశాలలో క్విజ్ బిట్స్ తయారుచేసి క్విజ్ పోటీలు నిర్వహించాలని, ఏప్రిల్ మాసంలో జరుగు ఎస్ఏ 2పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ఐదవ తరగతి విద్యార్థులకు సెమినార్స్ నిర్వహించాలని, విద్యార్థులకు నీతి కథలు నేర్పించి వారు స్వయంగా చెప్పే విధంగా తయారు చేయాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు తప్పనిసరిగా త్రాగునీరు ఉండాలని 10, 11, 12 గంటలకు వాటర్ బెల్ మ్రోగించి విద్యార్థులు అందరూ నీరు త్రాగే విధంగా చూడాలని, ప్రతి తరగతి గదికి ఒక గోడ గడియారము ఉండాలని గోడ గడియారము ఉండడం వలన విద్యార్థులు సమయపాలన పాటించడమే కాక వాటర్ బెల్స్ గురించి గుర్తు చేస్తారని తెలియ జేశారు. తదుపరి పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీ లిస్తూ పాఠశాల రికార్డులు ఏరో జుకు ఆరోజు అప్డేటెడ్‌గా ఉంచాలని ప్రధానోపాధ్యా యులకు తెలియజేశారు.

## నేడు టీడీపీ ఆవిర్భావం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో శనివారం నిర్వహించే టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్ లు పాల్గొంటారన్నారు. మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

**పొలానికి సంబంధించిన డాక్యుమెంట్లు పోయినవి**

జలదంకి మండలం బొబ్బల శోభ భర్త మధు అను వారు తమ సొంత గ్రామం లింగరాజు అగ్రహారం నుండి మార్చి పదో తేదిన ఉదయం జలదంకి ద్విచక్ర వాహనం మీద వచ్చు మార్గంలో పొలానికి సంబంధించిన డాక్యుమెంట్లు మార్గం మధ్యలో జారిపోయినవి. పొలము సర్వే నెంబర్ 2042/1-1-28 సెంట్లు ఎవరికైనా ఈ డాక్యుమెంట్స్ దొరికితే కింద ఫోన్ నెంబర్లను సంప్రదించాలని, తగిన పారితోషకం ఇవ్వబడుతుందని తెలియజేస్తున్నారు.

ఫోన్ నెంబర్లు
6303309678
7330924271

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు నౌరాజ్
- ట్రీస్ ఆధ్వర్యంలో విరువూరు హరిజనవాడలో డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నా, విక్రయించినట్లు తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని, అప్పుడే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు నౌరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని విరువూరు హరిజన వాడలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం - అక్రమ రవాణా వ్యతిరేకంగా స్థానిక పొదుపు మహిళలు,స్థానికులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నౌరాజ్ మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు అలవాటుపడితే చాల కష్టమన్నారు. యువత మత్తు, మాదక ద్రవ్యాల వంటివి జోలికి వెళ్లవద్దని వాటికి దూరంగా వుండాలన్నారు. యువత ఇటువంటి వాటి మోజులో పడి, చెడు వ్యసనాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపిందని తెలిపారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా, మంచి నడవడికతో డ్రగ్స్ రహిత దేశాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల వాడకం గ్రామ స్థాయిలో సైతం ఉండడం విచారకరమని, గంజాయి సాగు చేసే వారిని గుర్తించి అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మాదక ద్రవ్యాలు వ్యసనం ఉన్న వారిని గుర్తించాలని సూచించారు. అన్ని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ద్వారా మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో విరువూరు మహిళా సంరక్షక కార్యదర్శి సీహెచ్‌వీ రూప, రీసోర్సు పర్సన్ ఎ.చంద్రశేఖర్, వీఓవి జయంతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో నారాయణ చార్యులు జయంతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాల ఉదయగిరి నందు శుక్రవారం పుట్టపర్తి నారాయణ చార్యులు 122వజయంతి సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. నారాయణ చార్యులు అతి చిన్న వయసులోనే భారతం భాగవతం పురాణాలతో పాటు సంగీతాన్ని కూడా నేర్చుకుని సంస్కృతంలో శిరోమణి విద్వాన్ డిగ్రీలలో ఉత్తీర్ణత సాధించారు వీరు దాదాపుగా 14 భాషలలో ప్రావీణ్యం కలిగి వివిధ రచనలు గేయాలు అనువాదాలు సుమారుగా 140 వరకు రచించారు అత్యంత ముఖ్యమైన రచనలు శివతాండవం వ్యాస వాల్మీకం అంతేకాకుండా పద్మశ్రీ బిరుదు కూడా పొందారని వీరు శ్రీకృష్ణదేవరాయల రాజ గురువైన తిరుమల తాతాచారి వంశస్థులు పెనుగొండలోని చీపడు గ్రామంలో జన్మించారని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపికృష్ణ డాక్టర్ రఘునాథ రెడ్డి, డాక్టర్ సునీత డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ జి.రమేష్ డాక్టర్ కిషన్ తేజ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ ధనుంజయ చారి, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉదయం పొగ మంచు మధ్యాహ్నం అదిరే ఎండలు

**హడలిపోతున్న ప్రజలు**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలో ఉదయం పొగ మంచు మధ్యాహ్నం అదిరేఎండలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉదయం పూట అవసరమైన ప్రయాణం చేయాలంటే పొగ మంచుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే మధ్యాహ్నం సమయంలో ప్రయాణించడం కూడా కష్టతరమైపోతుంది. ఉదయం ఉన్న మంచు సుమారు 8 9 గంటల దాకా వదలకుండా ఉంటుంది తదుపరి 9 గంటల నుండి ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతూ వస్తుంది ఇప్పటికే 30పైగా డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదవుతున్న క్రమంలో మార్చి నెల దాటకుండానే ఉగాది వచ్చేలోపు ఎండలు విపరీతంగా ఉంటే ఇక ఉగాది వెళ్లిన తర్వాత మే నెల వచ్చిందంటే తారాస్థాయికి ఎండలు పెరిగే అవకాశం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పుడే తట్టుకోలేని ఎండలు ఉండగా అప్పటి ఎండలు భరించగలమని పలువురు భావిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఉదయం 10 గంటల నుండి బయటకు రాకుండా ఉండాలని అదేవిధంగా అవసరమైతే సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనులు చూసుకోవచ్చని అధికారులు కూడా సూచిస్తున్నారు. ఆ విధంగా లేనట్లయితే వడదెబ్బ తగిలే అవకాశం కూడా ఉంటుంది. గనుక ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఈ ఉష్ణోగ్రతలు రాను రాను పెరుగుతూ ఉన్నాయి. ప్రజల్లో పరిస్థితిని గమనించుకొని అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకి రాకుండా ఉండడమే క్షేమంగా ఉంటుందని పలువురు తెలియజేస్తున్నారు. ఇబ్బంది రాకముందే జాగ్రత్త పడితే ఆ ఇబ్బంది రాకుండా ఉంటుందని అదేవిధంగా ఆరోగ్య రీత్యా మన జాగ్రత్తలు మనం తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. కాబట్టి ఈ ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకు ఇంట్లో ఉండటమే శ్రేయస్కారంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## హసనాపురంలో 14 మద్యం బాటిల్స్ పట్టివేత

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ మహిళ నుంచి 14 క్వార్టర్ మద్యం బాటిల్‌లను పట్టుకున్నట్లు ఏఎస్ పేట ఎస్ఐ ఏ సైదులు తెలిపారు. ఈ మేరకు హసనాపురం బస్టాండ్ వద్ద బెల్టు షాపు నిర్వాహకురాలు మహిళ నుంచి 14 బాటిల్లను పట్టుకుని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. మండలంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవానికి హాజరవ్వండి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నేడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు కావలి ముసునూరు తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి జెండా ఆవిష్కరణ ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా హాజరవ్వాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## కావలి విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలలో రక్తదాన శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎం.సుశీల, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ డా. పి.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి వారితో కలిసి సంయుక్తంగా రక్తదాన శిబిరం, రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శైలజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ ఎం.సుశీల మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ తలసేమియా ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాలల కొరకు ఈ శిబిరాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. తలసేమియా పీడిత చిన్నారులకు రెండు, మూడు వారాలకు ఒకసారి రక్తం ఎక్కించవలసి వస్తుందని, వేసవిలో సహజంగా రక్తకొరత ఏర్పడుతుందని, అందువలన వారి ప్రాణాలకు భరోసా కల్పించేందుకు అందరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 24 మంది రక్తదానం చేయగా, ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని, 30 మంది రక్త గ్రూప్ నిర్ధారణ పొందారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ఆరోగ్య అధికారి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుద్ధ్య నిర్వహణ పనులలో భాగంగా స్థానిక ఇరుగాలమ్మ గుడి రాజీవ్ స్వగృహ వద్ద జరుగుతున్న శానిటేషన్ గ్యాంగ్ వర్క్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి పారిశుద్ధ్య సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ వద్ద జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు.పూణే నుంచి డెమో కోసం తీసుకువచ్చిన స్వీపింగ్ / బ్రషింగ్ వెహికల్‌ను స్థానిక ముత్తుకూరు రోడ్డు అపోలో సెంటర్ నుండి హైవే వరకు రన్ చేయించి దాని పనితీరును పరిశీలించారు.

# అనుమతుల ప్రకారమే భవన నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షించండి

## - కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.సూర్యతేజ వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనములకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే పలుమార్లు సంబంధిత కార్యదర్శులు, సిబ్బందిని హెచ్చరించడం జరిగిందని, ఇప్పటికీ చార్జిషీట్ దాఖలు పరచని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని సిబ్బందిని కమిషనర్ హెచ్చరించారు. నగరంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ల స్టేజిలోని గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మించనిచో వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించారు. ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ విడుదల కానిదే ఇతర డిపార్ట్మెంట్లు అనుమతులు మంజూరు చేయవద్దని ఫైర్, ఎలక్ట్రిసిటీ ఇతర ఆఫీసులకు లేఖలను పంపియున్నామని కమిషనర్ తెలియజేశారు. త్వరలో నక్ష సర్వే ద్వారా ప్రతి భవనము యొక్క స్వరూపము, ఉపయోగించు విధానము వివరాలు తెలుస్తుందని, సర్వే ద్వారా భవనాల ప్లాన్ అనుమతులు, కమర్షియల్ భవనములకు ట్రేడ్ లైసెన్సుల మంజూరు వివరాలను ఖచ్చితంగా తెలుసుకోవచ్చని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనానికి సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం వారు మంజూరు చేసిన అనుమతులను నిర్మాణ ప్రదేశంలో కనిపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అడ్డంకిగా రోడ్లపై, వీధులలో ఉన్న నిరుపయోగమైన వాహనాలను పోలీసు వారి సహాయముతో వెంటనే తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యము లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ పద్మజ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, ప్రకాష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది,వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడండి : ఎంపీపీ




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** రానున్న వేసవి కాలంలో ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు అధికారులు తీసుకోవాలని చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ విజయలలిత సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అధికారులు అజెండాలో పొందుపరిచిన అంశాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు తమ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, వేసవిలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశమున్నందున పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల నుండి నూతనంగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని, అదేవిధంగా నూతన గృహాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, లబ్దిదారులకు ప్రజాప్రతినిధులు తెలిపి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని కోరారు.చుక్కల భూములు రెండో సారిరీసర్వే జరుగుతుందని,ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ బి.మురళి, జడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, బాలిరెడ్డి రమాదేవి, వైస్ ఎంపీపీ వేలూరు తిరుపతి నాయుడు, కృష్ణారెడ్డి, తదితర ఎంపీటీసీ సభ్యులు, చేజర్ల సర్పంచ్ ఆవులు వెంకటేశ్వర్లు, బోడిపాడు సర్పంచ్ బలరామిరెడ్డి, చిరంజీవి రెడ్డి, ఓబులాయిపల్లి సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైసీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా బట్టేపాటి నరేంద్రరెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని కోవూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధిగా నియమితులైన బట్టేపాటి నరేంద్రరెడ్డి శుక్రవారం కలిశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధిగా బట్టేపాటి నరేంద్ర రెడ్డిని నియమించిన సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపి భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను అదిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ మవులూరు శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ వైసీపీ ఇంటలెక్చువల్స్ ఫోర్ విభాగ అధ్యక్షుడు కొండ్లపూడి శ్రీనివాసులురెడ్డి,



కోవూరు నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బిడదవోలు రూప్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు షేక్ షబ్బీర్, దిలీప్, సుమంత్, కిషోర్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈఐఎల్ ఎనర్జీ లిమిటెడ్‌కు అవార్డుల పంట




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎస్ఈఐఎల్ ఎనర్జీ లిమిటెడ్‌కు అవార్డులు పంట పండింది. దీంతో ప్రాజెక్టు సమీపంలోని సమీప గ్రామాల ప్రజలు, ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులు ఉద్యోగస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ విద్యుత్, శక్తి సామర్థ్యాలు, పారిశ్రామిక భద్రతా నాయకత్వంలో విశేషమైన ప్రతిభ చాటిన నేపథ్యంలో ప్రతిష్టాత్మకమైన సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పారిశ్రామిక భద్రత నాయకత్వ అవార్డు (గోల్డ్ అవార్డు)ను సాధించింది. శుక్రవారం ప్రాజెక్ట్ యాజమాన్యం తెలియజేసింది. పారిశ్రామిక భద్రతలో ఎస్ఈఐఎల్ నిబద్ధత, అంకితభావం కనపరచిన సందర్భంలో విశాఖపట్నంలో జరిగిన సిఐఐ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 వేడుకల్లో విద్యుత్ శక్తి విభాగంలో పారిశ్రామిక భద్రతా నాయకత్వం విభాగం నందు ఈ అవార్డును ప్రధానం చేశారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆపరేషన్ మెయింటెనెన్స్ హెడ్ సునీల్ కుమార్ గుప్తా, సేఫ్టీ హెడ్ జ్ఞానదేసిగన్ ప్రాజెక్టు తరఫున అవార్డును తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాఘవన్ త్రివేది మాట్లాడారు. ఈ అవార్డులు రావడం చాలా సంతోషకరమైన విషయమని సీఈఓ అన్నారు. భవిష్యత్తులో ఇంకా మరి కొన్ని అవార్డులు సాధిస్తామని సీఈఓ అన్నారు.

# నేడు మర్రిపాడులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శని వారం ఉదయం 9గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాలతో టీడీపీ జెండా ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీ నర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# తహసిల్దార్ స్వప్నకు శుభాకాంక్షలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి అధికార పార్టీ నాయకులు శు క్రవారం తహసిల్దార్ స్వప్నకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమెను నూతన తహసిల్దారుగా నియామకం చేసిన సంద ర్భంగా పదవి బాధ్యతలు చేపట్టారు. మాజీ ఎంపీపీ దీనయ్య, మండల మైనార్టీ నాయకులు షేక్ అలిముత్తు, నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, నాటారి నాగేంద్రబాబు మరి కొంతమంది తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసినారు. కొన్ని ప్రధాన సమస్యల పట్ల తహసిల్దార్‌తో చర్చించినారు. తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చురీ స్థలం ఖబ్జా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని మంగళికట్ట వీధిలో ఉండే స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పాత మార్చురీ స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. మార్చురీ స్థలాన్ని కబ్జా చేసి కంచె వేసే పనులు చేస్తున్నారు. బ్రిటీషు వారి కాలం నుంచి ఉదయగిరి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా మంగళికట్ట వీధిలో సుమారు 50 అంకణాల స్థలాన్ని మార్చురీకి కేటాయించి అక్కడ మార్చురీ గదిని సైతం ఏర్పాటు చేశారు. గతంలో అక్కడే పోస్టుమార్టంలు జరిగేవి. ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతన మార్చురీ గది అందుబాటులోకి రావటంతో వైద్యశాల ఆవరణలోనే పోస్టుమార్టం చేస్తున్నారు. దాంతో కొన్నేళ్లుగా పాత మార్చురీ గది నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంది. పాత మార్చురీ గది ఉండే ప్రాంతంలో స్థలాలకు మంచి డిమాండ్ ఉండటంతో అక్కడ స్థలాల ధరలు రూ. లక్షలు పలుకుతున్నాయి. దాంతో పాత మార్చురీ స్థలంపై కన్నేసి, కొంత స్థలాన్ని కబ్జా చేసి ఆక్రమించేస్తున్నారు. స్థలం చుట్టూ ఫెన్సింగ్ రాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం స్థలం కబ్జా అవుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని విలువైన మార్చురీ స్థలం పరులపాలు కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. పాత మార్చురీ స్థలం కబ్జా అవుతున్న విషయాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రం డీడీవో డాక్టరు ప్రశాంత్ దృష్టికి తీసుకెళ్లగా విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే స్థలాన్ని పరిశీలించామన్నారు రెవెన్యూ అధికారులు, పోలీసులకు శనివారం ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# దళిత గిరిజనులు భూమి కోసం పోరాటం

- మా ఊరిలో మైనింగ్ లీజులు ఇవ్వద్దని కోరుకుంటున్నా గ్రామ ప్రజలు
- దళిత గిరిజనుల ఆక్రమణలో ఉన్న భూములపై స్పందించని అధికారి యంత్రాంగం
- ప్రభుత్వ నిషేధ బోర్డులను తొలగించి దళిత గిరిజనులకు యాజమాన్య హక్కు కల్పించాలని డిమాండ్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యా లయం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శుక్రవారం సైదాపురం మండలం, ఉటుకూరు గ్రామంలో దళితుల ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూములపై అక్రమంగా పెట్టిన నిషేద బోర్డులను తొలగించి దళితుల భూములకు యాజమాన్య హక్కు కల్పించా లని జిల్లా కలెక్టర్ ఆదేశాలను అమలుపరచి సర్వే నెం.359 నందు గల ప్రభుత్వ భూములను, సర్వే నెం.356లో గల మేతపోరంబోకు భూములను తక్షణమే ఆక్రమణలను తొలగించి భూమిలేని నిరుపేదల జాబితాను తయారు చేయాలని పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సైదాపురం తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దారు వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.పి పోలయ్య మాట్లాడుతూ.. పోరాటాల ద్వారానే భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను స్వాధీనం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలో దళితుల పై పోలీసుల వేదింపులు, భూ ఆక్రమణలు అధికార పార్టీ అండదండలతో ఎదేచ్ఛగా కొనసాగుతున్న వాటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉటుకూరు గ్రామములో వెంకటకృష్ణ మైనింగ్ కంపెనీకి గ్రామ సర్వే నెం. 359-పి1లో 60 ఎకరాలు ప్రభుత్వ భూమిని మైనింగ్ లీజుకు కొరకు అప్లై చేసుకున్నారన్నారు, ఇంకా ఈసీ కుడా పెండింగ్‌లో వుందన్నారు. ఈ నేపథ్యంలో సర్వే నెం. 359-పి2లో 50 ఎకరాలు ప్రభుత్వ భూమిని దళితులు భూమిని ఆక్రమించి చెట్టు పుట్ట తొలగించే క్రమంలో పోలీసు వారు దళితులను భూమిలోనికి వెళ్ళనివ్వ కుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. మరోవైపున సైదాపురం తహశీల్దారు వారు దళితుల ఆక్రమణలో వున్న ప్రభుత్వ భూములపై నిషేధ బోర్డులు పెట్టి దళితులను భూములోనికి వెళ్ళనివ్వకుండా చేస్తున్నారు, అదే సర్వే నెంబరు గల ప్రభుత్వ భూమిలో భూస్వాములు, పెత్తందారుల, ప్రభుత్వ అధికారులు అక్రమంగా 10 ఎకరాల చొప్పున ఆక్రమణ చేసి వ్యవసాయం చేస్తుంటే ఆ భూముల పై నిషేద బోర్డులు పెట్టకుండా వారికి వ్యవసాయం చేసుకొనే అవకాశం కల్పించడం దారుణమన్నారు. సదరు విషయమై జిల్లా కలెక్టరును కలిసి ధర్నాచేసి అర్జీ సమర్పించామన్నారు. స్పందించిన కలెక్టరు సర్వే నెం.359 సర్వే నెం.356లో గల ప్రభుత్వ భూములను ఆక్రమణలను తొలగించి భూమిలేని నిరుపేదల జాబితాను తయారుచేయాలని ఆదేశాలు జారీ చేసియున్నారని అన్నారు. జిల్లా కలెక్టరు ఆదేశాలను అమలు పరచి దళితుల భూములపై అక్రమంగా పెట్టిన నిషేద బోర్డులను తొలగించి దళితుల భూములపై దళితులకు యాజమాన్య హక్కు కల్పించాలని, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో గల ప్రభుత్వ, బంజర, మిగులు, పోరంబోకు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని నిరుపేదలకు భూమిని పంచి పట్టాలు ఇవ్వాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కె.రమేష్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు బి.మమత, పి.అనూష, ఎ.నాగమణి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు నాయకులు ఎ.హరిబాబు, పి.పెంచలయ్య, పి.కోటయ్య, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహ కొండ వేదగిరి క్షేత్రంపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం నాడు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరుగగా, 80రోజులకు గాను వివిధ హుండీల ద్వారా రూ.7,91,228లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్య నిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం వెంకటగిరి, జొన్నవాడ కామాక్షి తాయి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎ.వి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షణలో జరిగిన లెక్కింపులో ప్రధాన హుండిల ద్వారా రూ.7,16,137లు, కొండికాసుల హుండీ ద్వారా రూ.54,701లు, అన్నదానం హుండీ ద్వారా రూ.20,390లు, బంగారం 248 గ్రాముల 500 మిల్లి గ్రాములు, వెండి 869 గ్రాములు వచ్చాయని ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి వివరించారు. పై కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు, అర్చకులు కృష్ణమా చార్యులు, రిటైర్డ్ బ్యాంకు సిబ్బంది, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు జొన్నవాడ సిబ్బంది, రూరల్ పోలీస్ సీఐ గుంజి వేణు, వారి సిబ్బంది, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయ వివరాలను దేవస్థానం అర్చక స్వాములు, భక్తులు సమక్షంలో దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వేమూరి గోపి స్వామివారికి చదివి విన్నవించారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సంతపేట 49 వ డివిజన్ ఈద్గామిట్ట ప్రాంతంలో మజ్జిగ జయకృష్ణా రెడ్డి, ఖాదర్ బాషా ఏర్పాటు చేసిన రంజాన్‌తోఫా పంపిణీ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం హాజరై తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆ ప్రాంత వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి 500 మంది ముస్లిం మహిళలకు చీరలు నిత్యవసరవస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో మైనార్టీ సోదర, సోదరీ మణులు ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని సమాజ శ్రేయస్సును ఆకాంక్షించి ఉపవాస దీక్షలను ఆచరించడం సంతోషకరమన్నారు. ఈ దీక్షల వలన ముస్లింలు ప్రతి ఒక్కరిలో సేవాగుణం, క్షమాగుణం అలవరుతాయన్నారు. ముస్లిం సోదరులు చేపట్టే ఉపవాస దీక్షలు యావత్ సమాజానికి మొత్తం స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లింలు ప్రతి ఒక్కరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. అందులో భాగంగా 49 వ డివిజన్ లో మజ్జిగ జయ కృష్ణారెడ్డి, ఖాదర్ ఆధ్వర్యంలో 500 మంది ముస్లిం మహిళలకు రంజాన్‌తోఫా అందజేయడం సంతోషకరమన్నారు. ఇలా నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముస్లిం సోదరులకు అండగా నిలిచి.. రంజాన్ మాసంలో వారికి సహాయ, సహకారాలు అందిస్తూ వస్తున్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## వీఎస్‌యూలో క్యాంపస్ సెలెక్షన్ ఘనవిజయం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలెక్షన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రముఖ ఐటీ సంస్థ ఒరిసెంక్ టెక్నాలజీస్ ప్రతినిధులు కే.వి. మహదేవన్, గౌతమ్ ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ క్యాంపస్ సెలెక్షన్‌లో ఎంబీఏ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒరిసెంక్ టెక్నాలజీస్ సంస్థ మల్టీపుల్ రౌండ్ల ద్వారా అభ్యర్థులను పరీక్షించి, అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభ, పరిజ్ఞానం, విశ్లేషణా సామర్థ్యాలను ప్రశంసించారు. విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా ప్లేస్‌మెంట్ సెల్ పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. క్యాంపస్ సెలెక్షన్‌లో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ జి.సాయి శ్రవంతి, అధ్యాపకులు డాక్టర్ చెంచురెడ్డి, డాక్టర్ ఎల్.అరుణ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయవంతమైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.సాయి శ్రవంతిని విశ్వవిద్యాలయం అభినందించింది.

తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో..

## ఉగాది వేడుకలు నేడే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో తెలుగు భారతి సేవాసమితి ఆధ్వర్యంలో ఈనెల 29వతేదీ సాయంత్రం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నామని సమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి ఏ.పి.వెంకట రెడ్డిలు పేర్కొన్నారు. ఈమేరకు రిటైర్డ్ పిఎంవో అచ్చోలు నారశింహారెడ్డి, రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం కోర్శిపాటి వెంకటశేషారెడ్డిల ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. స్థానిక మేధా ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాల ఆవరణలో అభ్యుదయ కవితాపి తామహుడు కవిశేఖర శ్రీ గురజాడ అప్పారావు ప్రాంగణంలో ఈ వేడుకలను నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6.30గంటలకు మంగళ వాయిద్యాలతో జ్యోతిప్రజ్వలనంతో మేధాస్కూల్ విద్యార్థిని దామినశ్రీ మాలతెలుగుతల్లికి గేయంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 7గంటలకు కార్యదర్శి నివేదిక, ఉగాది ప్రాశస్త్యం, అతిథులు, దాతలకు సన్మానాలు నిర్వహిస్తామని, నిత్యాన్నదాత, శ్రీసాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి అతిథిగా హాజరై బహుమతీప్రధానం గావిస్తారని వారు తెలిపారు. తదుపరి మేధా, ప్రగతి, శ్రీనివాసా హైస్కూల్స్, ఉపాధ్యాయిని వెంగమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులతో సాంప్రదా య, జానపద నృత్యప్రదర్శనలు, కరటంపాడు హైస్కూల్ విద్యార్థులతో గిరిజననృత్యం, దుర్యోదన ఏకపాత్రాభినయం, పందిళ్లపల్లి సుబ్బారెడ్డిచే9 సత్యహరిశ్చంద్ర కాటిసీను ఏకపాత్రాభినం తదితర కార్యక్రమాలుంటా యని వారు పేర్కొన్నారు. ప్రజలంతా కార్యక్రమంలో పాల్గొని ఉగాది సంబరాలను తిలకించాలని సుబ్బరాయుడు, వెంకటరెడ్డిలు కోరారు.

## మంత్రి ఆనం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి శనివారం ఆత్మకూరులో పర్యటించనున్నారని, వివిద కార్య క్రమాల్లో పాల్గొంటారని, ప్రజలంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి కోరారు. శనివారం ఉదయం 9గంటలకు ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద టిడిపి ఆవిర్భావదినోత్సవంలో మంత్రి ఆనం పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, 10గంటలకు మండలంలోని మహిమలూరులో ఏర్పాటు చేయనున్న మెగామెడికల్ క్యాంప్‌ను ప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుంద్రా సతీష్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభిస్తారని వారు పేర్కొన్నారు. 10.30 గంటలకు మహిమలూరు పంచాయతీ పరిధిలోని కోటపాడుకి 74లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంటు రోడ్డును మంత్రి ప్రారంభి స్తారని, 11.30గంటలకు ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే బడ్జెట్ సమావేశంలో మంత్రి పాల్గొంటారని చంద్రారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెట్టిచాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష సూచించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులకు వెట్టి చాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కోసం సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనూష మాట్లాడుతూ.. జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టి చాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి



ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయ న్నారు. రెవిన్యూ, పోలీస్, లేబర్, విద్యా, వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి గంటా ప్రియాంక వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించే విధానాన్ని పీపీటీ ద్వారా సోదాహరణంగా వివరించారు. ఇటుకబట్టీలు, రైసుమిల్లులు, హోటళ్లు, మద్యం దుకాణాలు, పలు వ్యాపార సంస్థల్లో అధికారులు నిర్వహించే తనిఖీలు ఎంతోమంది అభాగ్యుల జీవిత తలరాతలను మారుస్తుందన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని ఆమె వివరించారు.

**సర్టిఫికెట్ ప్రదానం చేసిన కలెక్టర్ :** వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన వ్యక్తికి కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా రిలీజ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. కలెక్టరు వారి చాంబర్‌లో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సభ్యులు, ఆర్డీవో ఆధ్వర్యంలో కలెక్టర్ ఈ సర్టిఫికెట్‌ను అందించారు. బాలల వెట్టిచాకిరి నిర్మూలను మరింత శ్రద్ధతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, చైతన్యజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు, పలు వ్యాపారసంస్థలు, హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కోటితలంబ్రాల, ర్యాలీకి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కలిగిరి లో శనివారం జరగనున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణ హాజరుకావాలని సమరసత ఫౌండేషన్ కలిగిరి మండల కన్వీనర్ కదిరి వెంకట రంగారావు దంపతులు మేకపాటి మాల్యాద్రి దంపతులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్యకు తరలించే అక్షతల ర్యాలీకి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి ప్రవీణలు, హాజరై అయోధ్య, భద్రాచలం, ఒంటిమిట్ట, పుణ్యక్షేత్రా లలో జరుగు శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలను అన్ని ప్రాంతాల నుండి పంపుతారు. అందులో భాగంగా తిరుమల తిరుపతి, సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి గోటితో వలి సిన కోటి తలంబ్రాలను కలిగిరిలో వేంచేసియున్న శ్రీ కలిగి రమ్మ దేవస్థానానికి చేరుస్తారు. అక్కడ జరిగే పూజా కార్యక్రమాలలో వారు పాల్గొని పూజలు నిర్వహించి, వేద పండితుల ఆధ్వర్యంలో శిరస్సు మీద ఉంచుకొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడనుండి రవాణా ద్వారా భద్రాచలం, ఒంటిమిట్ట, అయోధ్యకు తరలిస్తారు. శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం ఆ తలంబ్రాలను,



ముత్యాల తలంబ్రాలుగా తిరిగి పంపుతారు. ముత్యాల తలంబ్రాలను అన్ని గ్రామాల రామాలయాలకు పంపి గ్రామం లోని వారికి పంపిణీ చేస్తారు. అక్షతల రూపంలో ఆశీర్వాదాలు అనుకున్న వారికి సకలసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, కలుగుతాయని నమ్మకం. సమరసత ఫౌండేషన్ గత రెండు సంవత్సరాలుగా శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## డిగ్రీకళాశాల్లో అకడమిక్ ఆడిట్ నిర్వాహణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో శుక్రవారం అకడమిక్ ఆడిట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆడిట్ బృంద సభ్యులుడాక్టర్ కె.సుదర్శన్కుమార్, ఎస్కి తమన్నా, కళాశాలకు చేరుకని కూశాల్లోని అన్నీ విభాగాలను సందర్శించి తనిఖీ చేశారు. ప్రస్తుతం వున్న మౌలికవసతులను పరిశీలించి ఇంకా కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను గుర్తించారు. ఆడిట్ నివేదికను కళాశాల ఉన్నత విద్యడెరెక్టర్కు నివేదిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ఎ.నరసింహులు ఐక్యూసీ కో-ఆర్డినేటర్ కేసి. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు గ్రూపుల ఆర్థిక లావాదేవీలు సక్రమంగా ఉండాలి : స్త్రీ నిధి ఏజీఎం కామాక్షయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పొదుపు గ్రూపుల ఆర్థిక లావాదేవీలు సక్ర మంగా ఉంటేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని స్త్రీ నిధి ఏజీఎం కామా క్షయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో సంఘ బంధాల అధ్యక్షులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏజీఎం అనేక అంశాల పైన మాట్లాడారు. స్త్రీ నిధి నిధులు రికవరీ చేయడంలో సంఘ బంధాల అధ్యక్షులు, వివో ఏలు కీలకమైన పాత్ర పోషించాలన్నారు. తద్వారా ఆర్థిక లావాదేవీలు క్రమంగా ఉంటాయన్నారు. ఇదిలా ఉండగా సంఘం బంధాల అధ్యక్షులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు స్త్రీ నిధి రికవరీపై ప్రోత్సాహన్ని కల్పిస్తూ బహుమతులు ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్ రావు, ఏపిఎం నిర్మల, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్

# డిపో నూతన కమిటి ఎన్నిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో నూతనకమిటీ ఎన్నిక శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్నికలో అసంఘ రాష్ట్ర డిప్యూటీ జనరల్ కార్యదర్శి జి.నారాయణరావు పాల్గొని మాట్లాడారు. ఏపీ ప్రజారవాణ శాఖలో సాంకేతిక లోప కారణాలతో ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడంలో మూడేళ్లనుండి జాప్యం జరుగుతున్నదన్నారు. ఫలితంగా చాలామంది ఆర్టీసీ ఉద్యోగులు పదోన్నతులు లేక పదవీ విరమణ పొందుతున్నారన్నారు. అధికారులు తక్షణమేస్పందించి పదోన్నతి ఖాళీలను భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందనపొదుపులో వెనకబడివున్నారని కండక్టర్లు, డ్రైవర్లపై అధికారులు వేదింపులు మానుకోవాలన్నారు. రూట్ సర్వేలు జరపాలని, ప్రభుత్వ సహకారంతో అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ :** డిపో అధ్యక్షులుగా షేక్.మహ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీవీ కృష్ణయ్య, కార్యదర్శిగా డి.పెంచలయ్య, జాయింట్ సెక్రటరీగాగోపాలకృష్ణ, సభ్యులుగా వెంకటేశ్వర్లు, నాయబ్ రసూల్, అశ్వనీ కుమార్, ఎస్ కె.ఎం. భాషలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు మాల్యాద్రి, రమేష్, ఏ. భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఐ గోదాంలో విషవాయువుల ప్రభావం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరు గ్రామంలో కడుపుకు కట్టుకొని కూలీ పనికి వెళితే కార్మికుడి ప్రాణం బలైంది. ఎఫ్‌సీఐ గూడెంలో పనిచేస్తున్న పాశం సీనయ్య (42), సన్నాఫ్ దశయ్య విధుల్లో ఉండగానే విషపూరిత వాయువుల ప్రభావానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. మార్చి 26న, ఎఫ్‌సీఐ గోదాంలో ఎలుకలు, పంది కుక్కలు, పురుగుల నియంత్రణ కోసం రసాయన స్ప్రే చేస్తుండగా, ఆ విషపూరిత వాయు వులు శరీరాన్ని ప్రభావితం చేసి, సీనయ్య అక్కడికక్కడే కుప్పకూలి పోయాడు. సహోద్యోగులు హుటాహుటిన అపోలో హాస్పిటల్‌కు తరలించినా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

**కుటుంబంలో విషాదం :** సీనయ్యకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కుటుంబ పోషణ భారం మోస్తూ కష్టజీవిగా గడిపిన సీనయ్య అనూ హ్యంగా మృతితో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**నివేదికపై ప్రశ్నలు :** గోదాంలో రక్షణ చర్యలు ఎందుకు తీసుకోలేదు? కార్మికుడి ప్రాణం కాపాడేందుకు ముందు జాగ్రత్తలు ఎందుకు పాటించ లేదు? ఈ ఘటనపై అధికారుల విచారణ చేపట్టి, బాధ్యత వహించాల్సిన వారు చర్యలు తీసుకోవాలని స్థానికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం ఎలాంటి సహాయం అందిస్తుందో వేచి చూడాలి!

## నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడపండి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలా లను అభివృద్ధి సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజా పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆదేశించారు. వింజమూరులోని టీడీపీ ప్రధాన పార్టీ కార్యాల యంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని 8మండలాల ప్రజా పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా దర్బార్లో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పని దినాలను పెంచి ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ప్రతి పనిఉపయోగపడేలా ఉండాలన్నారు. రైతులను నాయకులను భాగస్వామ్యం చేసుకుంటూ పనులు చేయాల న్నారు. గత సంవత్సరంలో మండలాల వారీగా చేసిన పని వివరాలు బడ్జెట్ తదితర అంశాలను చర్చించారు. ప్రభుత్వానికి ప్రజలకు అధికా రులు వారధిగా నిలిచి ప్రభుత్వానికి తనకు మంచి పేరు తేవాలని తెలి పారు. జఠిలమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిద్దామని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8మండలాల ఎంపీడీవోలు, ఈవో పీఆర్‌డీలు, టీడీపీ మండల కన్వీనర్లు నాయకులు తదితరులు ఉన్నారు.

## సంతానలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసిన శ్రీ సంతాన లక్ష్మీ ఆలయంలో అమ్మ వారికి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసం దర్భంగా ఆలయానికి చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నసంతర్పణ చేశారు.

# బీజేపీ హౌసింగ్ కాంట్రాక్టర్‌ను వేధిస్తే సహించం

## కార్యకర్తను రక్షించుకుంటాం.. : బీజేపీ నేత మిడతల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హౌసింగ్ అధికారులు తీరు మార్చుకోవాలి. గత ప్రభుత్వంలో పాలకుల మాటలు విని బీజేపీకి చెందిన హౌసింగ్ కాంట్రాక్టర్ను తీవ్రంగా వేధించి 4 కోట్ల మేర నష్టపరిచారు. ప్రభుత్వం మారిన అధికారుల తీరులో మార్పు రాలేదని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ సిఐడి విజిలెన్స్ ఎంక్వయిరీ లో 108 కోట్లు అవినీతి జరిగిందని అధికారులు పాక్షికంగా తేల్చారు. మూలల్లో దర్యాప్తు చేస్తే జిల్లాలో అవినీతి 600 కోట్లకు పైగా ఉంటుంది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ మరో మారు విచారణకు ఆదేశించి ఉన్నారు. అయినప్పటికీ హౌసింగ్ అధికారులు తమను ప్రస్తుత పాలకులు అధికార పార్టీ యంత్రాంగం కాపాడుతుందని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. బీజేపీకి చెందిన ఒక కాంట్రాక్టర్కు నెల్లూరు సిటీ పరిధిలో గత మూడు సంవత్సరాలు 2022నుండి కోటి 70లక్షలకు పైగా చేసిన పనికి ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లో ఉండిపోయాయి. ఆ డబ్బులను కార్పొరేటర్లుగా ఉన్న కొంతమంది ఆ డబ్బులను వసూలు చేసుకున్నారు. బిజెపి కాంట్రాక్టర్ నిర్మించిన గృహాలను వారే నిర్మించినట్లు బిల్లులను అధికారులు కాంట్రాక్టర్లు కలిసి స్వాహా చేశారు. కూటమి ప్రభుత్వంలో బిజెపి కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని మొదట్లో ఆశ ఉండేది. అధికార పార్టీ ఏకపక్ష ధోరణి వల్ల హౌసింగ్ శాఖలో న్యాయం జరగకపోగా అన్యాయమై ఎక్కువగా జరుగుతుంది. హౌసింగ్ అధికారులు పోలీస్ కేసులు పెట్టి బిజెపి కాంట్రాక్టర్ ను ఆర్థికంగా కోలుకోలేని విధంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఇబ్బంది పెడితే ఇక చూస్తూ ఊరుకునేది లేదు. అధికారులు- పాలకులు బిజెపిలో ఒకరిద్దరితో సంబంధాలు కొనసాగిస్తూ మాకు ఎదురులేదని భావిస్తున్నారు. సిద్ధాంతాన్ని నమ్ముకున్న కార్యకర్తకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ మౌనంగా ఉండే ఓపిక నశించిపోయింది. అన్ని విధాల న్యాయపోరాటం చేస్తాం. అంతిమంగా లోకాయుక్త ద్వారా న్యాయం లభించే వరకు న్యాయపోరాటాన్ని వెంటనే ప్రారంభిస్తున్నామన్నారు.

# ముస్లింల సంక్షేమానికి నిరంతర కృషి



## నెల్లూరు కస్తూరిదేవి గార్డెన్స్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కృషి వేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్‌లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు స్వీకరించారు. ముస్లిం సోదరులకు, కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో అనేక కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ హయాంలో, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మైనార్టీ సోదరులకు అందించడం జరిగిందని, గతప్రభుత్వ పాలన లో కొంత నిర్లక్ష్యం జరిగిందన్నారు. నేడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో చంద్రబాబు నాయుడు హాయంలో ప్రతి జిల్లాలో మైనార్టీ సోదరులు ఈ పవిత్ర పండుగలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి అక్కడ ఇఫ్తార్ విందులు ఘనంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్ మరియు మౌజాన్లకు గౌరవ వేతనం కూడా ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 441 మసీదులకు రూ.3.96 కోట్లు నిధులు మంజూరు చేశామని, 882 మంది ముస్లిం పండితులకు 66.15 గౌరవ వేతనాలు అందించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదులకు పెద్దపీట వేస్తుంది అనడం లో ఎటువంటి సందేహం లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందులకు ప్రభుత్వం ఇప్పటికే నిధులు కూడా విడుదల చేసిందన్నారు. 40 రోజుల ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరుల స్ఫూర్తి, క్రమశిక్షణ అందరికీ ఆదర్శమన్నారు. అందరూ రాష్ట్ర ప్రగతి, దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పవిత్ర రంజాన్ మాసం అనురాగం, సహనంతో కూడిన పవిత్ర సమయమని, ఇది భక్తి, పరస్పర ప్రేమ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సామాజిక సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి అవకాశాల్లో ముస్లిం సోదరులకు మెరుగైన అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. 2014-19లోనే 400 ఏళ్ల చరిత్ర ఉన్న బారాషహీద్ దర్గాని అభివృద్ధి చేశామని, 43వ డివిజన్లో నిరుపేద ముస్లింల శుభకార్యాల కోసం సొంత నిధులతో షాది మంజిల్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. 54 వ డివిజన్లో తాను, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి 99 లక్షల అంచనాలతో మరో షాది మంజిల్ నిర్మిస్తున్నామన్నారు. నా గెలుపు కోసం ముస్లిం మైనార్టీలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో 5000 మంది మౌజం, ఇమామ్ లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగరాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. ధనవంతులు ఎంతోకొంత పేదలకు సహాయం చేయాలని ఇస్లాం స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానానికి శ్రీకారం చూస్తున్నట్లు చెప్పడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ముస్లింల ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని, ఆ మేరకు ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి అజీజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముస్లింలందరికి ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి హైఫాసూపరింటెండెంట్ రఘు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు దరఖాస్తులు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులు 07 కాంట్రాక్ట్ ప్రాతి పదికన నియామకానికి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖణి వి.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. దరఖాస్తులను ఏప్రిల్ నాలుగో తేదీ లోపల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో ధరఖాస్తులను ఉదయం 10-30ల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడును.

## మల్టీ ప్లెక్సులు, షాపింగ్ మాల్స్‌లో పార్కింగ్ ఫీజుల క్రమబద్ధీకరణ : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్‌లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి తేనున్నామని కమిషనర్ సూర్యతేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్‌లో మొదటి 30నిమిషాల వరకు వాహన పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని తెలిపారు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్సులు, మాల్స్‌లో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవని వెల్లడించారు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొవచ్చని స్పష్టం చేసారు. అదేవిధంగా గంటకుపైగా పార్కింగ్ చేసిన వాహన చోదకులు సినిమా టికెట్.ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే ఉచితమని, ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చని కమిషనర్ పేర్కొన్నారు.

## ఆపస్ ఉగాది కార్యక్రమ పోస్టర్లు విడుదల




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసంఘం (ఆపస్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న నూతన తెలుగుసంవత్సర ఉగాది కార్యక్రమాల పోస్టర్లను శుక్రవారం ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి చలపతిరావు ఆవిష్కరించారు. ప్రతిఏటా ఆపస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను నిర్వహించడం, వందలాదిమందికి ఉగాదిపచ్చడి వితరణస్త్రగా వించడం నిర్వహిస్తుంటారు. ఈదపా కూడా కార్యక్రమ నిర్వహణకు నిర్ణయించి ఈమేరకు రూపొందించిన వివరాల వాల్‌పోస్టర్లను ఎంయివో ద్వారా విడుదల చేయించారు. ఈకార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.వి.రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పి.సి.వి.రాఘవరెడ్డి, డివిజన్ కార్యదర్శి ఎం.పెంచలరెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.శ్రీనివాసులురెడ్డి, కె.పి.నారశింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ఆదేశాలతో జెండాచెట్టు రచ్చ ఆధునీకరణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లిలో పీర్లచావడి జెండాచెట్టు రచ్చ ఆధునీకరరణ పనులు చేపట్టామని కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషా పేర్కొన్నారు. జెండాచెట్టు ఉన్న అరుగు శిథిలమవుతుండగా గుర్తించిన మంత్రి రామనారాయణరెడ్డి ఆధునీకరణకు ఆదేశించారన్నారు. ముస్లిం సోదరులు దైవకార్యాలు చేసుకోవడం, రంజాన్, మొహరం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసుకోవడం జరుగుతుందన్నారు. అరుగు ప్రాంతం పాక్షికంగా దెబ్బతినడం, రక్షణ లేకపోవడంతో ఇబ్బందిగా ఉందన్నారు. మంత్రి ఆదేశాలతో మరమ్మత్తుల పనులు చేపట్టామని గౌస్‌బాషా పేర్కొంటూ మంత్రి రామనారాయణరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు భాషకు విశిష్ట గౌరవం

## సర్వేపల్లిలో జాతీయ కవి సమ్మేళనం ఘన విజయం

**వెంకటాచలం మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి, తెలుగు భాషాభివృద్ధి, సాహిత్య వికాసానికి మరో అడుగు ముందుకువేసేలా సర్వేపల్లిలో ద్విశతాధిక జాతీయ కవి సమ్మేళనం అద్భుతంగా సాగింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటాచలంలోని ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఈ అద్భుతమైన కవితామహోత్సవం నిర్వహించబడింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మందికి పైగా ప్రముఖ కవులు హాజరై, తమ అద్భుత కవిత్వంతో సభను అలరించారు.




### ప్రాచీన తెలుగు అధ్యయన కేంద్రానికి స్వయంప్రతిపత్తి కల్పించేందుకు కృషి

ఈ కేంద్రానికి స్వయంప్రతిపత్తి (ఆటోనమౌస్ స్టేటస్) దక్కించేందుకు కృషి చేస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతానికి మైసూరులోని కన్నడ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ కేంద్రానికి పూర్తి స్వయం ప్రతిపత్తి దక్కాలనే ఆవశ్యకత ఉందని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో కచ్చితంగా సాధించగలమని తెలిపారు.

### వెంకయ్య నాయుడు అంకితభావానికి అంకితసాక్ష్యం

'ఈ తెలుగు అధ్యయన కేంద్రం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రాముఖ్యత, ఆయన కృషి ఫలితంగా మన ప్రాంతంలో స్థాపించబడింది' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ప్రస్తుతం స్వర్ణభారత్ ట్రస్ట్ భవనంలో తాత్కాలికంగా నడుస్తున్న ఈ కేంద్రం కోసం జాతీయ రహదారి పక్కన 5 ఎకరాల భూమి కేటాయించగా, భవన నిర్మాణానికి రూ.50 కోట్లు అవసరమని, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఈ నిధుల సాధన కోసం కృషి చేసి, ఈ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.




### సాహిత్యానికి వినూత్న గుర్తింపు - కవులకు గౌరవప్రదమైన ఆత్మీయ సత్కారం

ఈ మహాసభ సందర్భంగా డాక్టర్ తిరుమల స్వాతి రచించిన "మాడభూషి కవిత్వానుశీలన" గ్రంథాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ప్రఖ్యాత కవులను ఘనంగా సత్కరించి, వారి సాహితీ సేవలను ప్రశంసించారు.

### సర్వేపల్లిలో కవిత్వ సందడి - సాహితీ సంబరం!

ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 200 మందికి పైగా కవులు హాజరుకావడం మన ప్రాంతానికి గర్వకారణం అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. తెలుగు భాషా పరిరక్షణ, కవిత్వ ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత అవసరమని, భవిష్యత్తులో ఇంకా గొప్ప స్థాయిలో ఇలాంటి సమ్మేళనాలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

### భవిష్యత్ లక్ష్యం - తెలుగు భాషకు విశ్వవ్యాప్త గుర్తింపు

"తెలుగు భాషను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా, ఆధునిక సాంకేతికతతో మిళితం చేసి, భవిష్యత్ తరాలకు అందించేందుకు నిరంతరంగా కృషి చేస్తాం" అని ఎమ్మెల్యే సోమిరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ జాతీయ కవి సమ్మేళనం, భవిష్యత్తులో తెలుగు భాషాభివృద్ధికి మరింత ప్రేరణ కలిగిస్తుందని నమ్మకమన్నారు.

# నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** వైద్య, విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో నీట్ పరీక్షల నిర్వహణపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే నెల 4న నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణకు అనువైన పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయాలన్నారు. జిల్లాలో సుమారు 4వేలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారన్న కలెక్టర్, ప్రభుత్వ విద్యాసంస్థలను మాత్రమే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయాలన్నారు. నెల్లూరుసిటీకి దగ్గరగా భద్రత, రవాణాకు ఇబ్బందులు లేకుండా ఉండే కేంద్రాలను ఎంపిక చేయాలన్నారు. 2 రోజుల్లో పరీక్షా కేంద్రాల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్వో ఉదయభాస్కర్‌రావు, డిఇవో బాలాజీరావు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శంకరయ్య, సీనియర్ ఉపాధ్యాయురాలు దొరసానమ్మ, స్పెషల్ బ్రాంచి సిఐ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సతీష్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన అందే ప్రత్యూష



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌కి కేంద్ర రక్షణశాఖ సలహాదారు సతీష్‌రెడ్డిని బుచ్చి 3 వార్డు కౌన్సిలర్ డాక్టర్ అందే ప్రత్యూష మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రత్యూష మాట్లాడుతూ దేశానికి సేవకుడిగా సతీష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కడం సంతోషకరమన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశోధన, తయారీ రంగంలో ప్రపంచస్థాయి హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నిలవాలన్నారు. ఆమెతో పాటు ఆమె భర్త రంజిత్ ఉన్నారు.

## మద్రాస్ యూనివర్సిటీలో ఉగాది సత్కారం అందుకున్న గండికోట సుధీర్




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తెలుగు సాహిత్యంలోని షడ్రుచులను విద్యార్థులకు పరిచయం చేస్తూ, శతక పద్య పోటీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, తెలుగు కవులు, రచయితల జయంతులు నిర్వహిస్తూ మూడు దశాబ్దాలుగా మాతృభాషకు జీవితాన్ని అంకితం చేసిన బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్‌ను మద్రాస్ యూనివర్సిటీ, చెన్నై తెలుగు శాఖ ఘనంగా శుక్రవారం సత్కరించింది. మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఉగాది వేడుకల కార్యక్రమంలో ఆయన చేసిన సేవలను కొనియాడి తెలుగుశాఖ అధ్యక్షులు శంకర్రావు, మధురై కామరాజ్ యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకటరమణ, తమిళనాడు సాంస్కృతిక శాఖ అధ్యక్షులు తమ్మినేని బాబు, ప్రముఖ కవి, విమర్శకులు కాసుల నాగభూషణం తదితరులు ఆయనను ఘనంగా సత్కరించారు. తెలుగు భాషను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీగేయ రచయిత భువనచంద్ర తెలిపారు. మద్రాస్ యూనివర్సిటీలో ఉగాది సత్కారం అందుకున్న గండికోటను ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు అభినందించారు.

## నేడు హైకోర్టు జస్టిస్ రాక



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర హైకోర్టు జస్టిస్ కే. శ్రీనివాసరెడ్డి శనివారం నెల్లూరు జిల్లాకు రానున్నారు. జస్టిస్ శ్రీనివాసరెడ్డి నెల్లూరు జిల్లా పోర్ట్‌ఫోలియో న్యాయమూర్తి హోదాలో న్యాయమూర్తులతో సమావేశమై జిల్లాలో పెండింగ్ కేసుల వివరాలు తీసుకోవాల్సిన చర్యలు కోర్టు సిబ్బంది సమస్యలు తెలుసుకుంటారు. సాయంత్రం న్యాయవాదుల వార్షికోత్సవ వేడుకలలో పాల్గొంటారు.

# మండుటెండల్లో ప్రజలదాహార్తిని తీరుస్తున్న కంచి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, నెల్లూరు– ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద స్థానిక నిత్యాన్నదాత, అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి మండుటెండల్లో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు. అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, స్తానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు దాదాపు 700మందికి అన్నదానం అందిస్తూ నిత్యాన్నదాన కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న పరమేశ్వరరెడ్డి ప్రజల దాహార్తిని, ఇబ్బందిని గమనించి అత్యంత భారీ సేవా కార్యక్రమంగా త్రాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ బస్టాండువద్ద తాగునీటి సౌకర్యం కల్పించలేదు. దాంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణీకులు దాహార్తితో అల్లాడుతుం డేవారు. నెల్లూరుపాళెం కూడలివద్ద నిత్యం నాలుమూలలనుండి రాకపోకలు సాగించే ప్రయాణీకులు కూడా తాగునీటి సమస్యతో సతమతమవుతుండేవారు. ఈపరిస్థితిని నేరుగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి మున్సిపల్‌బస్టాండు, నెల్లూరుపాళెం కూడలిలో త్రాగునీటి సరఫరాకేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు బస్టాండువద్ద మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు




చేశారు. మున్సిపల్ బస్టాండువద్ద రోజుకు 2వేలమంది త్రాగునీటిని, 500మంది సగటున మజ్జిగను పొందుతూ తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. నెల్లూరుపాళెం వద్ద రోజుకు 1500మంది తాగునీటిని పొందుతున్నారు. బాగా ఇబ్బందికరంగా ఉన్న రెండు ప్రధానకేంద్రాల్లో బృహత్తర తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించి దాహార్తిని తీర్చుతున్న కంచి పరమేశ్వరరెడ్డి సేవానిరతిని సర్వత్రా కొనియాడుతున్నారు. అనేక ప్రజాసంఘాలవారు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం : ఎమ్మెల్యే కావ్య



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి నిర్వహించారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కాట్రాయపాడు గ్రామ పంచాయతీలో రూ.24లక్షలు వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, బాడుగుడి పాడు గ్రామ పంచాయతీలో రూ.11లక్షల 20వేల వ్యయతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం బిల్డింగ్‌కు ప్రారంభోత్సవం కార్యక్రమం చేశారు. మనుబోలుపాడు గ్రామ పంచాయతీలో రూ.24లక్షల 50వేల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, మారెళ్ళపాడు గ్రామ పంచాయతీలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, దుండిగం గ్రామపంచాయతీలో 20లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, ఐతంపాడు పాతురులో రూ.5లక్షలు, ఐతంపాడు కొత్తూరులో రూ.13లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, రంగసముద్రం గ్రామ పంచాయతీలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, సిద్ధారెడ్డి పాలెంలో గ్రామ పంచాయతీలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, తిమ్మారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. చెన్నూరు గ్రామపంచాయతీ లోని చెరువును గ్రామ కొలనుగా సుందరీకరణ చేయుటకు రూ.కోటి75లక్షల పనికి శంకుస్థాపన చేశారు. కట్టుబడిపాలెం గ్రామ పంచాయతీలో రూ.13లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లకు, చెన్నూరులో రూ.17.5లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌కు, రూ.15.74లక్షల వ్యయంతో నిర్మించిన పాల సీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు సాదరసత్కారాల మధ్య ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలు సుభిక్షంగా ఉండాలని గ్రామాల్లో అనేక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. వ్యాపారాలన్నీ దూరంగా పెట్టి సేవ చేయడానికి వచ్చాను అని తెలిపారు. మనకు నీరు సమృద్ధిగా రావడం కోసం ఆయకట్టు స్థిరీకరణ పై అసెంబ్లీలో మాట్లాడటం జరిగిందని తెలిపారు. డిఆర్, డియం ఛానల్ పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా, రెండు పంటలు పండించుకుంటూ సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని, సీసీ రోడ్లు పూర్తయిన గ్రామాల్లో డ్రైనేజీలను నిర్మిస్తామని తెలిపారు. ఇల్లు లేని పేదలు కాలనీల కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి కాలనీ ఇచ్చి తీరుతామని తెలిపారు. పెన్షన్ రాని వారికి త్వరలో పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు మే నెలలో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టిడిపి అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రీన్, టిడిపి నాయకులు జలదంకి శ్రీహరి నాయుడు, కండ్లగుంట మధుబాబు నాయుడు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటిసమస్య లేకుండా చూడాలి : ఎంపీడీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. శుక్రవారం ఆయన మండలపరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తదితరులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో త్రాగునీటి పరిస్థితిని గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సర్పంచ్‌లతో కలిసి త్రాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఏదేని మరమ్మత్తులు, లీకేజిలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మోటర్లు మరమ్మత్తులకు గురైనా సత్వరమే



యుద్ధప్రాతిపదికన రిపేర్లు చేయించాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏయిని కోరారు. బోర్లు రిపేరు అయితే బోర్‌మెకానిక్ ద్వారా వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఎండివో ఆదేశించారు. బోర్ల రిపేరు సమాచారాన్ని మండలపరిషత్ కార్యాలయంలో రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఇవోపిఆర్‌డి దేవిడ్ మాట్లాడుతూ ఈనెలాఖరులోగా ఇంటిపన్నులు నూరు శాతం వసూలు చేయాలని కార్యదర్శులను కోరారు. ట్యాంకుల క్లోరినేషన్, క్లీనింగ్ విషయంలో శ్రద్ద వహించాలన్నారు. ఈసమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల న్యాయమైన

# కోర్కెల సాధనకు ప్రత్యేక కృషి

- డిమాండ్ల ఆమోదంకోసం పోరాటాలు
- ఫ్యాప్టో జిల్లా వైస్‌చైర్మెన్ సోమవరపు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెల సాధనకోసం ప్రత్యేకంగా కృషిచేస్తానని, డిమాండ్ల ఆమోదం కోసం పోరాటాలు సాగిస్తామని నెల్లూరు జిల్లా ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు, జిల్లా ఫ్యాప్టో వైస్‌చైర్మెన్ సోమవరపు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల క్రితం ఫ్యాప్టో జిల్లా వైస్‌చైర్మెన్‌గా ఎన్నికైన విషయం విధితమే. దాంతో ఆయన మాట్లాడుతూ.. తనపై ఎంతో విశ్వాసం ఉంచి జిల్లా ఫ్యాప్టో వైస్‌చైర్మెన్‌గా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా తనవంతుగా చిత్తశుద్ధిగా వ్యవహరిస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకోసం, న్యాయమైన కోర్కెల సాధన కోసం, డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించేందుకోసం తమవంతుగా అవసర మైన పోరాటాలు సాగిస్తామని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. ప్రధా నంగా గత ఎన్నికల నాటి కూటమినేతల హామీ మేరకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏకీకృతసర్వీస్ రూల్స్ అమలుచేయాలని, పాత పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2025 సంవత్సరానికిగాను నూతన పిఆర్‌సి కమిటీ చైర్మెన్‌ను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలసరి ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని కూడా భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆమోదించి అమలుచేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్పందించ కుంటే ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు సాగిస్తామని ఆయన వెల్లడించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా తమవంతుగా జిల్లా కమిటి సమిష్ట ఆధ్వర్యంలో కృషిచేస్తానని భాస్కరరెడ్డి తెలిపారు. అందుకోసం కార్యాచరణ కూడా రూపొందిస్తామని, ఆమేరకు పోరాటాలు సాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి అవిశ్రాంత పోరాటాలు సాగిస్తామ న్నారు. తమ కార్కోలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని, పరిశీలించి పరిష్కరించాలని ఆయన కోరారు. కోర్కెల సాధనకోసం జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులను సమాయత్తం చేసేలా పర్యటిస్తామని కూడా భాస్కరరెడ్డి పేర్కొన్నారు.